GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 09-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రమూకలకు

# భారత సైన్యం బుద్ధి చెప్పింది.

**మతం ముసుగులో ఆడబిడ్డల సిందూరాన్ని తుడిచిన పాకిస్తాన్ చర్య దుర్మార్గం - మంత్రి పొంగులేటి.**

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మతం ముసుగులో ఆడబిడ్డల సింధూరాన్ని తుడిచిన పాకిస్తాన్ ఉగ్రమూకలకు భారత సైన్యం సరైన రీతిలో, ఆపరేషన్ సింధూర్ పేరుతో సరైన జవాబు చెప్పిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. గురువారం అయన జిల్లాలోని, నకిరేకల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు భారత సైన్యానికి మద్దతుగా నిర్వహించిన సంఘీభావ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారత సైన్యానికి మద్దతుగా నకరికల్ లో ర్యాలీ నిర్వహించడం సంతోషమన్నారు. పహల్గాం దాడి అమానుషమని, మతాన్ని అడ్డం పెట్టుకుని ఉగ్రవాదులు మన ఆడబిడ్డల సింధూరాన్ని తుడిచివేశారని, అలాంటి పాకిస్తాన్ మూకలకు గత వారం రోజుల్లో ఆలోచించి ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడులు జరిపి, కాశ్మీర్ దాడిలో పాల్గొన్న ఉగ్రమూకలందరికి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర పక్షాన భారత





# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

2లో

- డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్క
- వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు
- 90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు
- రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న
- ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి

# రాబోయే రోజుల్లో ఇరవై లక్షల ఇందిరమ్మ ఇండ్లు



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్)::** రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదవారికి కట్టించి ఇస్తామని, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. గురువారం అయన జిల్లాలోని నకిరేకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో, నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు. రాబోయే నాలుగు

మిగతా 8లో

### ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రమూకలకు

## భారత సైన్యం బుద్ది చెప్పింది.

సైన్యానికి మద్దతుగా ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. అన్ని సెక్టర్ల సైన్యానికి ప్రభుత్వ మద్దతు ఉంటుందని, రాబోయే రోజుల్లో తెలంగాణ అన్ని రకాల సహాయ సహకారాలను సైన్యానికి అందిస్తుందని, అలాగే కేంద్రానికి ఈ విషయంలో తోడుగా నిలుస్తుందని తెలిపారు.. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఇంచార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**మునుగోడు మే 08( క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మునుగోడు మండలములో చోటుచేసుకుంది.. మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన ఎంపల్ల నరేష్ (30) తండ్రి యాదయ్య తన పల్సర్ బైక్ పై నల్గొండకు వెళ్తుండగా గుండ్లోరిగూడెం అడ్డ రోడ్డు - గూడపూర్ మధ్యలో ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం డికొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్నీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వృత్తి రీత్యా సెంట్రింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు..మృతుడికి ఇద్దరు చిన్నారులు ఒక కూతురు,కుమార్తె ఉన్నట్లు సమాచారం..

### అదుపు తప్పిన బస్సు.. తప్పిన పెను ముప్పు

**చేవెళ్ల** ర్టీసీ బస్సు అదుపుతప్పి పెను ప్రమాదం తప్పింది.చేవెళ్ల మండల పరిధిలోని మీర్జా గూడ స్టేజ్ వద్ద కోస్గి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి కోస్గి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. బస్సు రన్నింగ్ లోనే ఉండగా బస్సు కామన్ పట్టీలు విరిగి పోవడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు కిందకి దూసుకుపోయింది. బస్సు డ్రైవర్ అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో వందమంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం.ప్రయాణికులు స్వల్ప గాయాలు కావడంతో వారిని అంబులెన్సులో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024- 25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. 22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు. సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డీప్యూటి సీఎం తెలిపారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని



అన్నారు. ఎన్.సి.డి. రోగుల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని, దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలివరి తగ్గుతాయని అన్నారు. పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని, అవసరమైన మేర మానవ వనరులు, పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు. రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా, వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు.

ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని, సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం, విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తూ వైద్య శాఖలో నూతన ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పేద రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేకరించిన భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూ కేటాయింపులు చేశామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అండ్ బి ఎస్ఇ యాకుబ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉచిత మెగా సమ్మర్ క్యాంప్-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



### పోలీస్ కుటుంబ సంక్షేమానికి ఎల్లవేళలా కృషి

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్)::** వేసవికాలంలో పోలీస్ కుటుంబ సభ్యుల పిల్లలకు ఆటవిడుపుగా ఉండాలని, ప్రత్యేకంగా చిన్ననాటి నుండి విద్యార్థినీ విద్యార్థులకు వ్యాయామం, ఆటలపై శిక్షణ అందించి, ఉన్నత స్థానాలకు ఎదగాలనే సదుద్దేశ్యంతో ఈ సమ్మర్ క్యాంపును గురువారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు.. ఈ సమ్మర్ క్యాంపులో దాదాపు 100 మంది విద్యార్థులకు నెల రోజుల పాటు ఉదయం, సాయంత్రం నిర్వహించే శిక్షణలో భాగంగా, విద్యార్థులకు యోగా, కరాటే, వాలీబాల్ లాంటి తదితర క్రీడాంశాలలో నైపుణ్యం కలిగిన పిఈటి, యోగా గురువుల చేత ప్రత్యేకంగా శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ఈ ఆటలు, యోగా వల్ల పిల్లలకు విద్యార్థినీ విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. ఇప్పటి సమాజంలో పిల్లలు చిన్నతనం నుంచే సెల్ ఫోన్లకు అలవాటు పడి, ఆటలమీద ఆసక్తి చూపడం లేదన్నారు. ఈ సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లలకు అన్ని రంగాలలో సరైన శిక్షణ అందించడంతో విద్యార్థి దశలో క్రమశిక్షణ అలవాటు అవుతుందని తెలిపారు.. పోలీస్ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సూరప్ప నాయుడు, సంతోష్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐ రాజీవ్, అశోక్, పిఈటి నాగరాజు, కరాటే మాస్టర్ వంశీ, యోగ మాస్టర్ కిషన్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వారం రోజుల్లో 'సరస్వతీ పుష్కరాలు'

**- పనులు నెమ్మదిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎండోమెంట్ కమిషనర్**

**- ఈనెల 15న కాళేశ్వరంలో రేవంత్ పర్యటన**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి :** కాళేశ్వరంలో 12 రోజుల పాటు జరిగే 'సరస్వతీ పుష్కరాలు'కు వారం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో, నది పూజకు అంకితం చేయబడిన రాబోయే మెగా ఉత్సవానికి సంబంధించిన అన్ని పనులను సకాలంలో పూర్తి చేయడానికి అధికారులు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. బుధవారం ఎండోమెంట్స్ కమిషనర్ ఎస్. వెంకటరావు, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించారు. 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం మే 15 నుండి 26 వరకు శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయ నివాసమైన కాళేశ్వరంలో జరగనుంది. గోదావరి నది ఒడ్డున మరియు గోదావరి, ప్రాణహిత మరియు 'త్రివేణి సంగమం'గా ప్రసిద్ధి చెందిన సరస్వతి అనే మూడు నదుల సంగమ స్థలంలో పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించారని అధికారిక వర్గాలు తెలిపాయి. వీఐపీ ఘాట్ మరియు గోదావరి ఘాట్ మధ్య జరుగుతున్న రోడ్డు పనులను, స్నాన ఘాట్ల వద్ద షవర్ల ఏర్పాటుకు సంబంధించిన ఇతర పనులను వారు పరిశీలించారు.



కొన్ని పనులు నెమ్మదిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పుష్కరాలకు సంబంధించిన అన్ని పనులను మే 12 నాటికి త్వరితగతిన పూర్తి చేయాలని ఎండోమెంట్స్ కమిషనర్ అధికారులను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 15న సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించి కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ ఉత్సవంలో టెంట్ సిటీని ఏర్పాటు చేయడానికి మరియు హెలికాప్టర్ జాయ్ రైడ్‌లను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా క్యామ రాజేష్

**టక్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ గా కడ్తాల్ పట్టణానికి చెందిన క్యామ రాజేష్ నియామకం అయ్యారు. గాంధీభవన్ లో జరిగిన సమావేశంలో ఈ మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జులు రామ్ రెడ్డి, అరవింద్ గార్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ గా నియమితులైన క్యామ రాజేష్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ గా నియామకానికి ప్రోత్సహించి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యూత్ కాంగ్రెస్ పార్టీ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకుల సహకారంతో పార్టీ



పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. అన్ని వర్గాల యువత యొక్క సమస్యలను పరిష్కరిస్తు వారిని ఏఐసిసి నాయకులు లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఆలోచనల వైపు మళ్లించేందుకు పనిచేస్తానని తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళి అర్హులైన లబ్దిదారులందరికీ ఆరు గ్యారంటీల పథకాలు అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో యువతకు గొప్ప భవిష్యత్ ఉందని, కాంగ్రెస్ పార్టీనే దేశ రాష్ట్రాల భవిష్యత్తుకు మార్గదర్శకమని క్యామ రాజేష్ ధీమా వ్యక్తం చేశారు.



# విద్యార్థుల వినోదం, విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వేసవి శిబిరాలు తోడ్పడతాయి

**- డిఇఓ రమేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ విద్యా యేతర నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. గురువారం తెల్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిక్షణ తరగతుల శిబిరాన్ని డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్, డ్యాన్స్, మ్యూజిక్, యోగ, మెడిటేషన్, కంప్యూటర్, కోడింగ్, పెయింటింగ్స్ మొదలైన అంశాలు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక విద్యార్థి ఈ శిక్షణలో పాల్గొనే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న వివిధ అంశాలు జీవితంలో ఎదగడానికి ఉపకరిస్తాయన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో 29 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. వేసవి శిబిరాల్లో విద్యార్థులకు అందించే అల్పాహారాన్ని డీఈఓ పరిశీలించారు.

# మలమహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహా ఎన్నిక

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ ఎన్నికయ్యారు. గురువారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని షాదిఖాన లో చౌటుప్పల్ మండల మాల మహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.




మండల అధ్యక్షుడిగా ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ, ఉపాధ్యక్షుడిగా జువ్వి రఘుపతి, సరిపెల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా సంగం నరసింహులు, సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య, దౌడీ యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనిమల్ల యాదయ్య సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధికారిగా మండారి మార్కు, మరో పదిమంది మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జువ్వి నరసింహ మాట్లాడుతూ... చౌటుప్పల మండలంలో మాలలను చైతన్యం చేసి మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన మల మహానాడు కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నరసింహ ఎన్నిక పట్ల పలువురు మల మహానాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.




## త్వరలో ధరల నియంత్రణ కమిటీలు

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకువచ్చింది. అయితే ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇప్పటికే తొలి విడత లబ్ధిదారులను ఎంపిక చేయగా కొన్ని ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టగా మరికొన్ని ప్రాంతాల్లో కొద్ది రోజుల్లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. అయితే ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఇండ్ల నిర్మాణం చేపట్టడంతో నిర్మాణ సామాగ్రి ధరలను వ్యాపారులు పెంచినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు రావడం జరిగింది. దీంతో హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ దృష్టి సారించి మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కమిటీలో మండల తహసిల్దార్, ఎంపీడీవో, లేబర్ ఆఫీసర్, హౌసింగ్ ఇంజనీర్లు ఉండనున్నారు. ఈ కమిటీ నిరంతరం నిర్మాణ సామాగ్రి ధరలను గమనిస్తూ నియంత్రణ చర్యలు చేపట్టడం జరగనుంది. ఈ కమిటీలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు నిర్మాణ సామాగ్రికి అధిక ధరలు చెల్లించకుండా ఉండేందుకు తోడ్పడడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన వధువు కుటుంబానికి పెండ్లి కానుక అందజేత



**క్రైమ్ మిర్రర్, వలిగొండ బీ** వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామానికి చెందిన సిరికొండ రమేష్ కుమార్తె సౌమ్య వివాహం మండల కేంద్రంలోనీ శివ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ వివాహానికి జివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లి కానుక ద్వారా వధువు కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్, సిరికొండ జహంగీర్, సిరికొండ మల్లేష్, నర్సింహా, బిక్షపతి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి, గుండు మాల్ బిజెపి నూతన అధ్యక్షుడిగా కేశవరెడ్డి

**మద్దూర్, మే 8:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి గుండు మాల్ నూతన బిజెపి అధ్యక్షుడిగా కేశవరెడ్డి నియమిస్తూ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీలో పనిచేసే వారికి కచ్చితంగా పదవులు రావడం అదృష్టం అని ఆయన అన్నారు. పార్టీ కోసం పని చేసేవారిని మాత్రమే బిజెపి పార్టీ గుర్తిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కొత్తపల్లి మండలం నూతన అధ్యక్షుడిగా నియమిస్తూ అదే మాదిరి గుండుమల మండలం బిజెపి అధ్యక్షుడు ఇన్చార్జిగా నియమించడం నా అదృష్టంగా భావిస్తున్నాను జిల్లా అధ్యక్షునికి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# భూ సమస్యలను వందశాతం పరిష్కరించేందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూర్, మే 8:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి కొత్త చట్టం అమలు కు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మద్దూరు మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి వచ్చిన భూ సమస్యలను వందశాతం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న భూ సమస్యల దరఖాస్తుల పరిశీలనను కలెక్టర్ పర్యవేక్షించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలంలో మొత్తం 1341 దరఖాస్తుల వెరిఫికేషన్ మరింత వేగంగా చేయాలన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్, ప్రొసీడింగ్స్, ల్యాండ్ సర్వే ఎంత వరకు వచ్చిందని భూ భారతి ప్రత్యేక అధికారి యాదగిరి ని అడిగి తెలుసుకున్నారు. గురువారం నాటికి 75 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయిందని ప్రత్యేక అధికారి కలెక్టర్ కు తెలిపారు. సర్వే పగడ్బందీగా నిర్వహించాలని, భూ సమస్యలకు చట్ట ప్రకారం పరిష్కారం చూపే బాధ్యత అధికారులదేనని ఆమె స్పష్టం చేశారు. విరాసత్ దరఖాస్తుల పరిష్కారానికి నిబంధనలను అనుసరించాలన్నారు. పైలెట్ మండలంలో అధికారులు భూ సమస్యలకు చూపించే పరిష్కారాలనే మళ్ళీ కొత్తగా ఎంపిక చేసే ఒక్కో పైలెట్ మండలాలలో వర్తింప చేసే అవకాశం ఉంటుందని, అందుకే ఒకటికి రెండుసార్లు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. . ఈ సమీక్షలో కొత్తపల్లి, కోస్గి, గుండు మాల్ తహసిల్దారులు, జయ రాములు, బక్క శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, రెవెన్యూ బృందం పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

**భువనగిరి రూరల్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు వెంటనే అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకుని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతోమంది



నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడానికి గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిందన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సబ్సిడీ రుణాలు అందజేయడానికి ఇలాంటి నిబంధనలు పెట్టకుండా బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## యువకుని వివాహానికి సూర్య ఆర్థిక సాయం



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని దోమేడ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొమరం భాను ప్రకాష్ అనే యువకుడి వివాహానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో తల్లిదండ్రులను కోల్పోయిన ఆ యువకుడికి ఇటీవల వివాహం నిశ్చయం కాగా వివాహ ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య తెలియజేయగా వివాహ ఖర్చులకు రూ, 20,000 పంపించగా స్థానిక నాయకులు గురువారం ఆ యువకుడికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్, గ్రామ అధ్యక్షుడు సప్పిడి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మహ్మద్ ఆశీ, కొమరం కన్నయ్య, గద్దల సాయి,మీరాజ్ పాల్గొన్నారు.

## గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జడల యశిల్ గౌడ్

**యాదగిరిగుట్ట టౌన్ క్రైమ్: మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా:** డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఎస్ఎన్ఎల్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలో సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ భాలు మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సైన్యం చూపిన ధైర్యం దేశానికి గర్వకారణం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రస్థావరాలపై దాడి చేసి భారత సైన్యం చూపిన ధైర్యం దేశానికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. టీపీసీ ఆదేశానుసారం గురువారం నగరంలో భారత్ ఆర్మీకి మద్దతుగా సంజీవరెడ్డి భవనం నుండి అమరవీరుల స్థూపం వరకు శాంతియుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు,కార్పొరేటర్లు, ప్రస్తుత,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్ లో దాగిన ఉగ్రమూకలపై రుద్రతాండవమాడి, సింధూర్ ఆపరేషన్ విజయవంతంగా ముగించి సుమారు 80 మంది ఉగ్రవాదులను హతమార్చిందని అన్నారు. పాక్ లోని ఉగ్రవాద సంస్థలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు యావత్తు దేశ ప్రజలు గర్వపడేలా చేశాయని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి భారతీయ పౌరుడు భారత సైన్యానికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పాల్గొన్న ప్రతి సైనికుడికి అభినందనలు తెలియజేశారు. జై హింద్ జై భరత్ అంటూ నినాదాలు తీశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా ముక్తార్, ఏ ఐ సీ సీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,నల్లమల వేంకటేశ్వర్లు, సాధు రమేష్ రెడ్డి,టి పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, కమర్తపు మురళీ, రావూరి సైదుబాబు, గజ్జల లక్ష్మీ వెంకన్న,కొప్పెర సరిత ఉపేందర్,పల్లెబోయిన భారతీచంద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హరికానాయుడు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముదుముంతల గంగరాజు యాదవ్, కమతం రామకృష్ణ,వాసిం, మార్కెట్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఫజల్,నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహారావు,మహమూద్, గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,బొమ్మ ఉదయ్, యూసఫ్,చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప ,ఊరుకొండ చంద్రిక, సుగుణ,బిక్కసాని స్వరూప, బలుసు లక్ష్మీ, రమాదేవి భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, యాసబోయిన శ్రీశైలం,నూకారపు వేంకటేశ్వరరావు, గద్దెకొప్పుల ఆనందరావు, నాగటి చంద్రం, భాస్కర్, ఆదర్శ నాయుడు, బెజ్జం గంగాధర్, క్రాంతి, కిరణ్, ఆర్ కె, ఇబ్రహీం తదితర నాయకులు పాల్గొన్నారు.






## యువత దేశభక్తిని పెంపొందించుకుంటూ సేవాభావంతో ముందుకు సాగాలి : రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** నేడు యువత దేశభక్తి పెంపొందించుకుంటూ సేవాభావంతో ముందుకుసాగాలని యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు యువత కు పిలుపునిచ్చారు. ఒక ప్రైవేట్ కార్యక్రమం లో పాల్గొనేందుకు గురువారం ఖమ్మం కు విచ్చిన ఆయనను యువజన సంఘాల సమితి జిల్లా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతనెల 22 న పహాల్గామ్ లో ఇరవై ఆరు మందిపై ఉగ్రవాదుల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి సరైందేనని వారన్నారు. ఇకనైనా పాకిస్థాన్ కవ్వింపు చర్యలు మానుకోవాలని అయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు ను జిల్లా నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో యువజన సంఘాల సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జక్కుల వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు కోడిరెక్క ఉమశంకర్, నాయకులు భూక్యా హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి

**రూ.50 లక్షలతో స్మశాన వాటిక పనులను ప్రారంభించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, మే 08 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడ స్మశాన వాటికలో మౌలిక వసతులు, స్మశాన వాటిక సుందరీకరణ పనుల కొరకు రూ. 50 లక్షలతో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి గురువారం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ గుడిమల ఆశ, అసిస్టెంట్ దార కవిత, ఇన్స్పెక్టర్ రాములు, నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, ఎల్ల ప్రభాకర్, దేవులపల్లి కృష్ణమూర్తి, సిహెచ్ వెంకటేష్, రవీందర్ జాక్ బస్తి వాసులు, ఎల్ల సదానంద్, యాదయ్య, టేక్మాల్ కృష్ణ, పాశం కృష్ణ యాదవ్, ఎల్ల సత్యనారాయణ, ఎరుకల మల్లేష్, మల్లేష్ గౌడ్, ఎల్ల రాజు, చిలక సురేష్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.






## మే 20న తిరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**బాలానగర్, మే 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాలో మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చెయ్యాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడాతు దేశంలోనీ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల కు నష్టం చేసే 4లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని, రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం నీ డిమాండ్ చేసారు. కార్మికులకు కనీస వేతనం దేశం లో అందరికీ సమాన పని కీ సమాన వేతనం గా రూ. 26000 ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం యాజమాన్యం లకు కొమ్ము కాస్తూ వారి ప్రయోజనాల కోసం కార్మికులను బానిసలుగా చెయ్యడు కేంద్ర ప్రభుత్వం వక్రా బుద్ధి స్పష్టంగా అర్థం అవుతుంది అని ఆవేదన వ్యకం చేసారు. కార్మికులు అందరూ ఐక్యంగా మే 20 న జరిగిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సంఘటిత, అసంఘటిత,రాష్ట్ర వ్యాప్త రంగా కార్మికులను కోరారు. ఈ కార్యక్రమం లో కుమార్, గణేష్, సత్యనారాయణ రెడ్డి, బాబురావు, రహీమ్, వినేష్ గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎం సహాయనిధి గొప్ప వరం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, మే 08 (క్రైమ్ మిర్రర్) :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ గొప్ప వరమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు చేతుల మీదుగా కూకట్ పల్లి నియోజకవర్గం మోతీనగర్ కు చెందిన విత్తనాల శ్రీనివాస్ (తండ్రి వి. శ్రీరాములు) కు ముఖ్య మంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 2,25,000 రూపాయలు కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ కు చెందిన ముదావత్ చిన్నయి (తండ్రి శేఖర్ ) కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 50,000 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేదలు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందుతున్న పేద ప్రజలకు సహాయనిధి కల్పతరువు వంటిదన్నారు.



# ప్రజల అభిప్రాయ సేకరణ క్యూఆర్ కోడ్ - స్కాన్ లో, ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా బాలానగర్ ఎంపిక

**బాలానగర్, మే 08 (క్రైమ్ మిర్రర్) :** పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఎన్నో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలే మనుకుంటున్నారు, పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ లభిస్తోందా? ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఇటీవల కొత్త ప్రయత్నం క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ విధానాన్ని చేపట్టింది. ఇటీవల ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా డీజీపీ ఆఫీస్ ప్రతినిధులు రాష్ట్ర పరిధిలో 10 ఉత్తమ పోలీస్ స్టేషనలను ఎంపిక చేశారు. అందులో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికైందని సీఐ నర్సింహా రాజు పత్రిక ప్రకటనలో గర్వాంగా తెలిపారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ తమ పనితీరును స్వయంగా తెలుసుకుని మెరుగుపరుచుకోవాలని అందుకు ప్రజల అభిప్రాయం




తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ ను ప్రవేశపెట్టినట్టు సీఐ పేర్కొన్నారు. రాష్ట్రంలో 9వ స్థానం సాధించినందుకు స్థానిక ప్రజలకు, సిబ్బందికి, ప్రజలు తమ పై ఉంచిన నమ్మకాన్ని, ఆధరణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క ఘనత సాధించడంలో సైబరాబాద్ సిపి, బాలానగర్ డీసీపీ, ఏడీసీపీ, ఏసీపీ, ఇతర ఉన్నత అధికారుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. దీనికి సంబంధించి ఈ నేల 17వ తేదీన డీజీపీ కార్యాలయంలో బహుమతి పురస్కారం ఉందని అన్నారు. పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణలో క్యూఆర్ కోడ్‌ను ప్రజలు స్కాన్ చేస్తే ఇంగ్లిష్, తెలుగులో పోలీసుల గురించి పలు ప్రశ్నలకు సమాధానాలు టైప్ చేసి పంపవచ్చు లేదా వాయిస్ ద్వారా అయినా సమాధానం ఇవ్వవచ్చు. ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఆయా పోలీస్ స్టేషన్ల పనితీరుపై ర్యాంకులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

# మునుగోడు ప్రజలు చైతన్యవంతులు : మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

**స్టేట్ ర్యాంకర్ సాయి శ్రీ వర్శిత్ కు సన్మానం**

**10 వేల పారితోషికం అందజేత**

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు ప్రజలు చైతన్యవంతులు అని మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో నిర్మాణం చేపట్టిన శిలాఫలకాలను కూల్చి వేయడానికి నిరసనగా మునుగోడు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు..మునుగోడు మండల కేంద్రములో నిర్మాణం చేపట్టిన క్యాంప్ కార్యాలయంను ప్రస్తుతం వున్న ఎమ్మెల్యే ఏనాడు పట్టించుకోలేదని,నేను క్యాంప్ కార్యాలయం పూర్తి చేసి అక్కడ నుండే పాలన నడిపించానన్నారు. బిఆర్ఎస్ హయంలో చేసిన అభివృద్ధి పనులే నేడు కొనసాగిస్తున్నారు.అభివృద్ధి పనులకు గుర్తుగా వేసిన శిలాపలకాలు కూల్చివేసి,రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతునట్లు మండిపడ్డారు.ఐకెపి కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.పోలీసులు ప్రభుత్వ ఏజెంట్లుగా మారి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు న్యాయబద్దంగా వ్యవహరించాలని సూచించారు..మునుగోడు మండల కేంద్రానికి చెందిన దుబ్బ విజయభాస్కర్ రాధ దంపతుల



కుమారుడు దుబ్బ సాయి శ్రీ వర్శిత్ వృత్తి విద్యా కోర్సులో స్టేట్ ర్యాంక్ సాధించినందుకు అతని ఇంటికి వెళ్ళి శాలువాతో సన్మానం చేసి 10 వేల రూపాయలు పారితోషికం అందజేశారు..పగిల్ల సతీష్,ఈద శరత్ బాబు, పొలగొని సైదులు,మారగొని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి,గజ్జల బాలరాజు,యడవెల్లి సురేష్ కుమార్,దోటి కర్ణాకర్,పూల వెంకన్న,జంగిలి సాంబయ్య,ఏర్పుల శ్రీను,వట్టికోటి శ్రీను,వనం సురేష్,,అయితగొని విజయ్,బోయ లింగస్వామి,బండారు శ్రీనివాస్, పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,నకిరేకంటి మురళి,బొల్లం సైదులు,కట్కూరి శ్రీను,బొడ్డ లక్ష్మయ్య,బోయపర్తి సురేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ భద్రత కోసం ప్రతి ఒక్క పౌరుడు ఏకం కావాలి

**పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని సహించేది లేదు**

**కుత్బుల్లాపూర్, మే 08 (క్రైమ్ మిర్రర్) :** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన అమానుషమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ దారుణ ఘటనలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన పట్ల ఆవేదనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో క్యాండిల్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల మనోభావాలకు న్యాయం చేయడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని సహించేది లేదని, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలవాలి. అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఈ ఘటన దేశాన్ని మిగల్చిన విషాదం. ఈ అమాయకుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే ఇలాంటి క్రూరమైన చర్యలకు పాల్పడుతున్న పాకిస్తాన్ దేశానికి అక్కడ ఉన్నటువంటి ఉగ్రవాద సంస్థలకి తగిన గుణపాఠం చెప్పాలని, అందుకుగాను భారత ప్రభుత్వం, భారత సైన్యం తీసుకునే నిర్ణయాలకు ఈ దేశ ప్రజలందరూ కూడా మద్దతు పలుకుతూ కొవత్తులు వెలిగించి ఉగ్రముఖల దాడిలో మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు.






# ప్రధాన రహదారిలో వాహనదారులు ఇబ్బందులు పడకుండా గంతులు పూడ్చండి

**ౕ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, మే 08 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఉషముళ్ళపూడి రోడ్డు ప్రధాన రహదరిలో తులసివనం వద్ద ఉన్న కల్వర్టర్ వంతెనపై గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సమస్యను స్వయంగా పరిశీలించించి, వెంటనే ప్యాచ్ వర్క్ చేసి గుంతలను పూడ్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. బ్రిడ్జి మీద వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సేవలు అందించడంలో మరింత గా కృషిచేయాలి

**ౕ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**

**కూకట్ పల్లి, మే 08 (క్రైమ్ మిర్రర్) :** ఐఎన్టీయుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీహరి ప్రసాద్ నాయుడు విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 25 సంవత్సరాలుగా చేసిన కృషికి గాను టిపిసిసి నుంచి కార్మిక శక్తి అవార్డు వరించిన సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ చౌదరి, వెంకట్ మరియు వాసు తదితరులు పాల్గొన్నారు.





# సహాయ నిధి చెక్కులను అందజేసిన కాటం వెంకటేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఓర్పు యాదయ్య36000. శిరస్సు అండాలు60000. మురాల రజిత 38000. రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్యం ఖర్చు నిమిత్తము చెక్కులను అందజేసిన మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం మాట్లాడుతూ అర్హులు అయిన ప్రతి ఒక్కరూఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం ప్రజలకు అనుకున్న విధంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రతి పేదవారికి అందేలా చేస్తుంది సన్న బియ్యం ఉచిత కరెంటు500 గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపిన ప్రకారం ప్రజల వద్దకే వెళ్లి చెక్కులను అందజేయడం జరిగినది.వారి వెంట దేవస్థానం డైరెక్టర్ ఏర్పుల నరసింహ గుండెబోయిన వీరమల్లు గుత్త రవీందర్ రెడ్డి ఈరటి మల్లయ్య గుండెపురి లింగస్వామి ఏర్పుల కురు యాదయ్య ఏర్పుల ఈదయ తదితరులు పాల్గొన్నారు

# అయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల పంట

**ఎకరాకు రూ.1.25 లక్షల ఆదాయం %-% అంతర్ పంటలతో అదనంగా రూ.50 వేల వరకూ లాభం**

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 8:** అయిల్ పామ్ (పామాయిల్) సాగు రైతులకు ఆర్థికంగా ఎంతో లాభదాయకమని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఆయిల్ పామ్ ద్వారా రైతులు ఎకరాకు సగటున రూ.1.25 లక్షల నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు. అంతేకాక, అంతర్ పంటల ద్వారా అదనంగా రూ.40,000 నుంచి రూ.50,000 వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని అన్నారు.ప్రస్తుతం దేశంలో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, అందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌లో, 2.5 లక్షల ఎకరాలు తెలంగాణాలో ఉన్నాయి. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణాలోనే జరుగుతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు. బిందు సేద్యంపై సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఓసీలకు 5 ఎకరాల వరకు 90 శాతం, 5 ఎకరాలకు మించి ఉంటే 80 శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. మొక్కల కొనుగోలుపై కూడా సబ్సిడీ వర్తిస్తుందనీ, ఒక్క మొక్కకు రైతు రూ.20 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. అలాగే ప్రతి ఎకరాకు నిర్వహణ ఖర్చుగా రూ.4,200 కూడా అందిస్తుందని వెల్లడించారు.ఈ సందర్భంగా ఏరియా ఆఫీసర్ సుధాకర్ ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతపై రైతులకు ప్రాముఖ్యమైన సమాచారం అందించారు. మొక్కల నమోదు, సాగు విధానాలపై ఫీల్డ్ అసిస్టెంట్స్ రామేశ్వర్, రాజా గ్రామాల్లో తిరుగుతూ అవగాహన కల్పించారు.గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతులు శ్రీను, జీదయ్య, మొయినొద్దీన్ తమ అనుభవాలను పంచుకున్నారు. కొన్ని మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకొచ్చి అవసరమైన పత్రాలను ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు. ఈ సదస్సుతో గ్రామ రైతుల్లో మంచి స్పందన కనిపించిందని నిర్వాహకులు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుడు ప్రచారం చేయవద్దు.

**దేవరకొండ టౌన్ మే 08 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ ప్రాంత ప్రజలకు తెలియచేయునది విషయం ఏమనగా గురువారం రోజు దేవరకొండ పోలీస్ స్టేషన్ లో అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మౌనిక ఐపీస్ మేడమ్, మరియు సీఐ నరసింహులు ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది తూ.... ఆపరేషన్ సిందూర్ గురించి ఎవ్వరు కూడా తప్పుడు ప్రచారం చేయవద్దని అదేవిధంగా సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు అన్నారు. తప్పుడు ప్రచారాలు ఎవరికైనా షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆవిధంగా ఎవరైనా తప్పుడు సమాచారం చేస్తే లోకల్ పోలీస్ వారికి వారి వివరాలు తెలియచేయగలరని మరియు వాట్సాప్ స్టేటస్ లలో, డీపీలు ఎవరు కూడా పెట్టుకోవద్దు అని అన్నారు. అదేవిధంగా దేవరకొండ పట్టణంలో ఎక్కువ దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు స్వంత జాగ్రత్తలు




పాటించాలి మరియు ప్రజలు ఊరికి వెళ్ళిన సమయంలో పోలీస్ స్టేషన్లో మరియు విలేజ్ పోలీస్ ఆఫీసర్,వార్డు పోలీస్ ఆఫీసర్ లకు తెలియజేయాలని అన్నారు.అదేవిధంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు జరగకుండా పోలీస్ వారికి సహకరించాలి అని అన్నారు..

# సోషల్ ఆడిట్ సమర్థవంతంగా నిర్వహించాలి

- మండల ప్రత్యేక అధికారి మాధవరావు
- ఇన్చార్జి ఎంపీడీవో శైలజ
- గ్రామాల్లో సోషల్ ఆడిట్ అనంతరం ఓపెన్ ఫోరం
- అర్హుల దరఖాస్తుల్ని పూర్తిస్థాయిలో సేకరించాలి
- ఇందిరమ్మ ఇళ్ల పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేయాలి



**యాచారం, క్రైమ్ మిర్రం**ఉపాధి హామీ పనులకు సంబంధించిన సోషల్ ఆడిట్ ను సమర్థవంతంగా పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఇన్చార్జి ఎంపీడీవో శైలజ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్, ఇందిరమ్మ ఇళ్ళు, రాజీవ్ యువ వికాస పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఇన్చార్జ్ ఎంపీడీవో మాట్లాడారు. ఉపాధి హామీ పనుల్లో జరిగిన పూర్తి వివరాలు, కొలతలతో సహా పనుల కోసం కేటాయించిన మొత్తం నిధుల్ని సవ్యంగా పొందుపరిచేలా సోషల్ ఆడిట్ బృందం అన్ని గ్రామాల్లో పర్యవేక్షిస్తారని అన్నారు. గ్రామాల్లో సోషల్ ఆడిట్ అనంతరం మండల కేంద్రంలో సోషల్ ఆడిట్ పై త్వరలోనే ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాజీవ్ యువ పథకం కోసం నిరుద్యోగులు ఇంతకుముందే ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారని అధికారులు క్షేత్రస్థాయిలో దరఖాస్తుల వివరాలు పరిశీలించి తప్పిపోయిన ఫిజికల్ దరఖాస్తుల వివరాలను సేకరించి సమర్పించాలన్నారు. అర్హులందరూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ది పొందేలా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇంకను లబ్ధిదారుల్ని పారదర్శకంగా ఎంపిక చేయాల్సి ఉందని ఎంపికలో జాప్యం వహించకుండా పూర్తిస్థాయి నివేదిక సిద్ధమయ్యేలా చూడాలని అన్నారు. సమావేశంలో ఎంపీఓ శ్రీలత, ఏపీవో లింగయ్య, ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సోషల్ ఆడిట్ బృందం పాల్గొన్నారు.

# ట్రాఫిక్ జామ్ లో అంబులెన్సు -దారివ్వని ఇసుక లారీలు.



**-సైరన్లు కొడుతున్నా పట్టించుకునే వారే కరువు.**

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** రోగుల ప్రాణాలు కాపాడే అంబులెన్సుకు దారి కరువైంది.సైరన్లు కొడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు.మండలంలో ఇసుక ర్యాంపుల నుండి రోజు వందల సంఖ్యలో ఇసుక లోడ్ తో లారీలు ప్రయాణించడం వల్ల ఇప్పటికే వాహనదారులు ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా గురువారం చుంచుపల్లి ఇసుక క్వారీ వద్ద ఇసుక లారీలు వల్ల అంబులెన్సు ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుంది.దీంతో అంబులెన్సుకు ఇసుక లారీలు దారి ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది.చుంచుపల్లి వద్ద ఇసుక లారీలతో రోడ్డుకు ఇరువైపుల గంటల తరబడి లారీలు నిలుస్తుండటంతో అటుగా ప్రయాణించే ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ బస్సులు గంటల తరబడి ట్రాఫిక్ జాం వల్ల ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఇసుక లారీలతో ట్రాఫిక్ జామ్ తో పాటు ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు, వాహనాదరులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఇసుక లారీలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని అధికారులను వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.



## వాడపల్లి శివాలయంలో హైకోర్టు జిపి, ఎజిపిలు ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 8:** ప్రసిద్ధ సంగమ క్షేత్రమైన వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో గురువారం హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ మంగీలాల్ నాయక్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు శైలజ, అవినాష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కృష్ణా%–%మూసి నదుల సంగమంలో వెలసిన ఈ మహిమాన్విత ఆలయం గురించి తెలుసుకొని, వారు భక్తిశ్రద్ధలతో దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి తరుణ్ శాస్త్రి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహణాధికారి బి. జ్యోతి పాల్గొన్నారు.

## బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మద బస్తీబాట

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . క్రైమ్ మిర్రర్** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 2వ వార్డులో సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద గురువారం బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా పైగా కాలనీ,అవంతి కాలనీలలో నాళాల పరిస్థితిని పరిశీలించారు.( శీలంక బస్తీలో పాడైన బోర్వెల్,మార్గదర్శి కాలనీలో వీధిదీపాల ఏర్పాటు, మరమ్మత్తులు చేయాలని బస్తీ వాసులు కోరారు. అదేవిదంగా రేషన్ షాపు లో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు కంటోన్మెంటు ప్రజలకు గతంలో బాలంరాయి పంపుహౌస్ నుండి పైగా కాలనీ వరకు ఉన్నటువంటి పైపులైన్,గన్ బజార్ పంపుహౌస్ నుండి ఉషా గోడౌన్ వరకు ఉన్న పైపులైన్ ల ద్వారా నీటి సరఫరా జరుగుతుండేదని, అయితే ఈ నీటి సరఫరాను మరింత మెరుగు పరచడానికి భవిష్యత్తులో ఎటువంటి అంతరాయాలు లేకుండా చూడడానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ రెండు పైపులైన్ల మధ్య నూతనంగా కంటోన్మెంటు బోర్డు నిధులు18లక్షల వ్యయంతో ఒక అనుసంధాన పైపులైన్‌ను ఏర్పాటు చేసే పనులు ప్రారంభించామని, ఈ పైపులైన్ అనుసంధానం వలన నీటి సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.ఒక పైపులైన్‌లో ఏదైనా మరమ్మత్తులు తలెత్తినా,మరొక పైపులైన్ ద్వారా నీటి సరఫరాను కొనసాగించవచ్చని,దీంతో పైగా కాలనీ,ఉషా గోడౌన్,గన్ బజారు ఫరిసర ప్రాంతాల ప్రజలకు భవిష్యత్తులో మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలియజేసారు.ఈ ప్రాజెక్టు కోరకు కృషి చేసిన కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్,వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ శశాంక్,సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బిజెపి అధ్యక్షులు మందుల శ్రవణ్, మాజీ అధ్యక్షులు అశోక్ కుమార్, నాయకులు శ్రీశైలం, చిట్టిబాబు, అల్పేష్, రాజశేఖర్, ముఖేష్, మహేష్, అనిల్,పరశురాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే రోజుల్లో ఇరవై లక్షల ఇందిరమ్మ ఇండ్లు



సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామన్నారు.. మొదటి విడతలో ప్రతి నియోజక వర్గానికి 3500 చొప్పున ఇండ్లు ఇవ్వడం జరిగిందని, ఇంకా 3 విడతలుగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదవారందరికీ 20 లక్షల ఇండ్లను 5 లక్షల రూపాయల వ్యయంతో కట్టించి ఇస్తామన్నారు.. భూ సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ కానుందన్నారు. జూన్ 2 నుండి ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు వచ్చి న్యాయమైన భూ సమస్యలను పరిష్కరించనున్నారని తెలిపారు. భూ భారతిలో పెండింగ్ లో ఉన్న తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల సాదా బైనమాల దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారందరికీ శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి హక్కులు కల్పించనున్నామన్నారు. భూ భారతి చట్టాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునే విధంగా తీర్చిదిద్దామని, ధరణి కేవలం కొద్ది మందికి మాత్రమే ఉపయోగపడిందని, భూ భారతిలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ భారతిలో నకిరేకల్ మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.. గత ప్రభుత్వం పేదవాడి కోరికలన్ని తుంగలో తొక్కి, వారి స్వార్ధం కోసం తాపత్రయపడడం తప్ప ఎలాంటి ఉపయోగపడే పని చేయలేదని, 45 శాతం ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని, తాము అధికారంలోకి వచ్చాక 650 కోట్లు ఖర్చు చేసి తాత్కాలికంగా తాగునీటి ఏర్పాట్లు చేసి తాగు నీటిని అందిస్తున్నామన్నారు. లక్ష పదివేల కోట్లు ఖర్చు చేసి కాలేశ్వరం నిర్మిస్తే కూలిపోయిందన్నారు.. గడచిన 15 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో వైద్యంపై 11800 కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం సంవత్సరానికి 5650 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. విద్యలో భాగంగా హాస్టల్స్, పాఠశాలలు కట్టించడమే కాకుండా, 58 నియోజకవర్గాలలో 11600 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఒక్కొక్కటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నామన్నారు.. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 80 శాతం డైట్ చార్జిలను పెంచామని, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు ఎల్పీజీ కనెక్షన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పరిమితిని పదిక్షలకు పెంచడం, మహిళలకు ఉచిత బస్సు, ఒక్కొక్కరికి ఆరు కేజీలు చొప్పున సన్న బియ్యం, వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నకిరేకల్ శాసనసభ్యుల కోరిక మేరకు నకిరేకల్ మండలానికి నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేశారు. అదేవిధంగా మండలంలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో ఒకటి భూ భారతి, మరొకటి ఇందిరమ్మ ఇండ్లని, ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా నాలుగు లక్షల ఇరవై మూడు వేల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లకు ఇస్తున్నారన్నారు. అట్టడుగున ఉన్న పేదవారికి ఇల్లు ఇవ్వాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. రెండవ విడత మొదటి విడతలో రానివారందరికీ ఇండ్లు వస్తాయని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా కేటాయిస్తున్నామని, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి రెండు వందల ఇండ్లకు ఒక గెజిటెడ్ అధికారిని ఏర్పాటు చేసి సర్వే నిర్వహించిన తర్వాత జాబితా రూపొందించామని, ఆ జాబితాను ఇన్చార్జి మినిస్టర్ ఆమోదంతో లబ్ధిదారులకు ఇస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు అత్యంత పేదవాడికి ఇవ్వడం జరుగుతుందని, నల్గొండ జిల్లాలో 167 మందికి లక్ష రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో మొదటి విడత నిధులు జమ అయ్యాయని, రెండవ విడతన పిల్లర్ల వరకు వచ్చిన వారికి 2 లక్షల రూపాయలు వేయడం జరుగుతుందని, ఇందిరమ్మ బిల్లుల చెల్లింపుల విషయంలో ఎవరు అపోహ పడవద్దని, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో చాలామంది గ్రామ కంఠంలో ఇండ్లు నిర్మించుకొని, ఏండ్ల తరబడి నివాసం ఉంటున్నామని ధరఖాస్తులు వస్తున్నాయని, వారి సమస్య పరిష్కారానికి ఆ విధంగా వారు వాంగ్మూలం ఇస్తే న్యాయమైన వారికి అనుమతి ఇస్తామని, అలాగే యల్వన్, ఎల్టులో పేర్లు రాలేదని సందేహాలు ఉన్నాయని, వాటన్నింటిని తీరుస్తామని తెలిపారు.. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ, నకిరేకల్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా కేటాయించాలని, తహసిల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని మంజూరు చేయాలని, గతంలో ఎస్ఎల్బిసీ కోసం తీసుకున్న భూముల సమస్యను పరిష్కరించాలని, అలాగే ఇనుపాముల గ్రామంలో ఒకే వ్యక్తిపై 50 నుండి 100 ఎకరాలు లెక్కించడం జరిగిందని, దానిని సరిచేయాలని కోరారు.. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, పేదలు ఇండ్లు లేక జాగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పేదలకే సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు.. మరో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, గతంలో తమ ప్రభుత్వ హయాంలో 20 సూత్రాల పథకాన్ని తీసుకురావడం జరిగిందని, సీలింగ్ యాక్ట్ ను తీసుకొచ్చి బలహీన వర్గాలకు మేలు చేసిందన్నారు.. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ శంబయ్య మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 08:** గత మంగళవారం వారం నర్సాపూర్ బస్టాండ్ ఆవరణలో ఒక గుర్తు తెలియని వ్యక్తి స్పృహ తప్పి పడిపోవడాన్ని గమనించిన ఆర్టీసీ కంట్రోలర్ అతన్ని చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అట్టి వ్యక్తి గురువారం మృతి చెందడంతో పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్టు తెలిసింది. అట్టి గుర్తు తెలియని వ్యక్తి వయస్సు 45 నుండి 50 సంవత్సరాలు



ఉండవచ్చునని అంచనా ఇతను చామన ఛాయ రంగు కలడు ఒంటిపై స్కై బ్లూ షర్టు జీన్స్ ప్యాంటు ఉంది. బూడిద రంగు టీ షర్టు ఉంది. నడుముకు మొలతాడు ముదురు ఎల్లో కలర్ బెల్టు ఉన్నది. మృతుని కుడి చేతి పై అనిత అని పుట్ట మచ్చ ఉన్నదని పిర్యాదు లో పేర్కొన్నారు. ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తిస్తే నర్సాపూర్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించాలని పోలీసులు ప్రజలను కోరారు.